ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 22 | పేజీలు: 4 | వెల: రూ.3/- | ఆదివారం 4 మే 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# ఉగ్రవాదం మానవాళి మనుగడకు ప్రమాదకరం

- దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం
- దానికి సహకరించేవారిని కూడా వదిలిపెట్టం
- మరోఆరు ఘాటు హెచ్చరిక చేసిన ప్రధాని మోడీ
- అంగోలా అధ్యక్షుడి పర్యటనతో సంయుక్త మీడియా సమావేశం



**న్యూఢిల్లీ, మే 3 (ప్రభాత ఉదయం):** మానవాళి మనుగడకు టెర్రరిజం అతి ప్రమాదకరమైనదని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు అని ప్రధాని మోదీ అన్నారు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. అనంతరం వీరిద్దరూ కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను మోదీ ప్రస్తావించారు. రెండు దేశాలు ఉగ్రవాదం తగదని నమ్ముతు న్నాయి. టెర్రరిజాన్ని సపోర్టు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న దృఢనిశ్చయంతో ఉన్నాము. సరిహద్దుల దగ్గర టెర్రరిజాన్ని అరికట్టడంతో మాకు సహకరిస్తున్నందుకు అంగోలాకు కృతజ్ఞతలు అని ప్రదాని తెలిపారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు. పహల్గాం దాడి నేపథ్యంలో సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి అంగోలా మద్దతు పలికింది. అందుకు ఆ దేశానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇచ్చేవారిపై కఠినమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి మేం కట్టుబడి ఉన్నాం అని మోదీ పునరుద్ఘాటించారు. ఇటీవల బిహార్‌లో జరిగిన కార్యక్రమంలోనూ మోదీ పహల్గాం దాడి గురించి ప్రస్తావిస్తూ గట్టి హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా అని అన్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టు-ముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం .. ఉగ్రవాదులకు, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పే దిశలో చర్యలు మొదలెట్టింది.



దేవాదుల పంప్ హౌస్‌పై సమీక్ష నిర్వహించిన మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

# దేవన్నపేటలోని దేవాదుల పంపు హౌస్‌ను సందర్శించిన మంత్రులు

### సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు యశస్విని రెడ్డి, కడియం శ్రీహరి, పళ్ళ రాజేశ్వర్ రెడ్డి

### పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనులు పూర్తి చేయాలి

**వరంగల్ మే 3,( ప్రభాత ఉదయం బ్యూరో)** దేవన్నపేట లోని దేవాదుల పంపు హౌస్ ను రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సందర్శించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నీటి పారుదల శాఖ ఉన్నత స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద టన్నెల్ నిర్మాణ పనులను మంత్రులు, ఎమ్మెల్యేలు పరిశీలించారు. ఈ సందర్బంగా సమీక్షా సమావేశంలో దేవాదుల ప్రాజెక్టును పూర్తి స్థాయిలో అందుబాటులోకి రావాలంటే దానికి చేపట్టాల్సిన పనులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మంత్రుల దృష్టికి తీసుకువెళ్లారు. దేవాదుల ప్యాకెజీ-6 పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనులను వేగంగా పూర్తి చేయాలని కోరారు. అలాగే ధర్మసాగర్ నుండి ఘనపూర్ రిజర్వాయర్ కు నిరంతరం రెండు పంపులు రన్నింగ్ అయితేనే స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, వర్ధన్నపేట, జనగామ నియోజకవర్గాల రైతులకు సాగు నీరు అందించగలమనీ, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని మంత్రులకు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ... దేవాదుల ప్రాజెకక్టును పూర్తి చేయాలనే దృఢ సంకల్పం తో ప్రభుత్వం ఉన్నదని అన్నారు. 2ఏళ్లలో దేవాదులను 100శాతం పూర్తి చేస్తామని తెలిపారు. నిర్దేశించిన ఆయకట్టుకు సాగు నీరు అందిస్తాం. తక్కువ ఖర్చులో ఎక్కువ ఆయకట్టుకు సాగు నీరు అందించాలన్నదే ప్రభుత్వ ఆలోచన అని తెలిపారు.

### నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా

# జలమండలి ప్రణాళికలు రూపొందించాలి

### పురపాలక శాఖ సెక్రటరీ ఇలంబర్తి



**హైదరాబాద్, మే 3 (ప్రభాత ఉదయం):** జలమండలిలో పురోగతిలో ఉన్న ప్రాజెక్టులు, మంచినీటి సరఫరా మురుగునీటి వ్యవస్థ నిర్వహణపై రానున్న మూడు సంవత్సరాలను లక్ష్యంగా చేసుకుని చేపట్టాల్సిన కార్యాచరణపై పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి ఇలంబర్తి సమీక్ష నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో శనివారం జరిగిన ఈ సమీక్షా సమావేశానికి ఎండీ అశోక్ రెడ్డితో పాటు,ఈడీ మయాంక్ మిట్టల్,డైరెక్టర్లు,ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎండీ అశోక్ రెడ్డి జలమండలిలో పురోగతిలో ఉన్న వివిధ ప్రాజెక్టులు, బోర్డులోని వివిధ విభాగాలు వాటి పనితీరు, నగరానికి నీటి సరఫరా,ఎస్టీపీలు,మురుగు శుద్ధి నిర్వహణతో పాటు..భవిష్యత్తు ప్రణాళికలు, ప్రాజెక్టుల గురించి వారికి వివరించారు. అలాగే జలమండలిలో చేపట్టిన వివిధ సంస్కరణలు, రెవెన్యూ,ఐటీ,ట్యాంకర్ బుకింగ్-డెలివరీ,మెట్రో కస్టమర్ కేర్,స్కాడా సిస్టం,పని చేసే ప్రాంతాల్లో కార్మికుల కోసం జలమండలి చేపట్టే రక్షణ చర్యలతో పాటు..ఇప్పటి దాకా చేపట్టిన ప్రాజెక్టులు కృష్ణా, గోదావరి,హడ్కో రిజర్వాయర్లు,ఓఆర్ఆర్ ఫేజ్- 1,2 ప్రాజెక్టులు,ముగురు శుద్ధి కోసం చేసే ఎస్టీపీల ప్రాజెక్టుల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమీక్షంలో సెక్రటరీ ఇలంబర్తి..రానున్న మూడు నెలలు..సంవత్సరంలో జలమండలి చేపట్టే వివిధ ప్రాజెక్టులు,తాగునీరు,సీవరేజ్ నిర్వహణపై కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అలాగే జలమండలి వేసవి కార్యాచరణపై చర్చించిన సెక్రటరీ నగరంలో టాంకర్ బుకింగ్,డెలివరీల సరళి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈడీ మయాంక్ మిట్టల్,ప్రాజెక్ట్ డైరెక్టర్లు సుదర్శన్,శ్రీధర్, ఫైనాన్స్ డైరెక్టర్ పద్మావతి,పర్సనల్ డైరెక్టర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్,సీజీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల కల నెరవేర్చడమే లక్ష్యంగా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

### రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా మే 3 (ప్రభాత ఉదయం):** రాష్ట్ర ప్రభుత్వం పేదోళ్ల కలను నెరవేర్చే విధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను నిబద్ధతతో మీ విధులను నిర్వహించి లక్ష్యాలను అధిగమించాలని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం హెచ్ఐసిసిలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో నూతనంగా నియమించిన హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లకులకు శిక్షణ అనంతరం నియామక పత్రాలను రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా పని చేసి తమ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. ఈ పథకం విజయవంతం కావడానికి మీరు శాయశక్తుల కృషి చేస్తూ ఎలాంటి ఒత్తిడులకు తల్గొకుండా క్షేత్రస్థాయిలో పని చేయాలని వివరించారు. ఇళ్ళు లేని నిరుపేదలను గుర్తించి జాబితాను సిద్ధం చేయడం జరిగిందని,మొదటి విడతగా 4 లక్షల 50 వేల ఇండ్లను నిర్మిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రభుత్వం రూ.22 వేల కోట్లను కేటాయించిందని,రానున్న మూడు సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని అన్నారు. మాపై ఎన్ని ఒత్తిళ్లు వచ్చిన మెరిట్ ప్రతిపాదికన సివిల్ ఇంజనీర్లను ఎంపిక చేయటం జరిగిందని,ఆ నమ్మకాన్ని మీరు నిర్వర్తించాలని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎలాంటి జాప్యానికి అవకాశం లేకుండా సకాలంలో పూర్తి చేసి వాటి నిర్మాణాల దశలలో లబ్ధిదారులకు చెల్లింపులు జరగాలని ఆయన అన్నారు. అనంతరం స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖల పదోన్నతి పొందిన 11 మంత్రి గ్రేడ్-%×% నుండి గ్రేడ్-%××% సబ్ రిజిస్ట్రార్లకు పదోన్నతి పత్రాలను మంత్రి అందజేశారు. ఈ సమావేశంలో హౌసింగ్ శాఖ సెక్రెటరీ బుద్ధ ప్రసాద్,డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎన్ఏసి హరిచందన, ఇతర అధికారులు కొత్తగా నియమించబడిన ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రహదారుల విస్తరణకు కృషి

### రహదారుల అభివృద్ధితోనే పెట్టుబడులు సాధ్యం

### రేపు హైదరాబాద్‌కు కేంద్రమంత్రి గడ్కరీ రాక

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్, మే 3 (ప్రభాత ఉదయం):** రహదారులు అభివృద్ధి చెందినప్పుడే పెట్టుబడులు వస్తాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. భారత్ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం పదేళ్లుగా జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల 5న కేంద్రమంత్రి నితిన్ గడ్కారీ తెలంగాణకు రానున్నారు. 5,416 కోట్ల రూపాయలతో 26 ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాలు జరగనున్నాయి. నితిన్ గడ్కారీ అదిలాబాద్ , హైదరాబాద్‌లో నిర్వహించనున్న కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా తెలంగాణలో మౌలిక వసతుల అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని అన్నారు. రహదారుల అనుసంధానం అన్నింటికంటే ముఖ్యమైనదని చెప్పారు. వాజ్ పేయీ హయాంలో స్వర్ణ చతుర్భుజి పథకాన్ని తెచ్చారని, రోడ్ల నిర్మాణంపై లక్షల కోట్లు ఖర్చు ఎందుకని ఆనాడు కొందరు విమర్శించారని అన్నారు. మోడీ ప్రభుత్వం వచ్చాక రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేసిందని, కనెక్టివిటీ- కోసం మోడీ ప్రభుత్వం ఎక్కువ నిధులు ఖర్చుపెడుతోందని పేర్కొన్నారు. పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్న అన్ని ప్రాంతాలకు రహదారులు నిర్మిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్- శ్రీశైలం మధ్య ప్రయాణ సమయం తగ్గించేలా రోడ్ల నిర్మాణం జరుగుతుందని తెలియజేశారు. హైదరాబాద్- విజయవాడ మధ్య ఆరు లైన్ల రహదారికి యత్నిస్తున్నామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం మౌలిక వసతుల అభివృద్ధి కోసం లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. గత 10 సంవత్సరాలలో జాతీయ రహదారుల నిర్మాణం వేగంగా సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే, అన్ని రాష్ట్రాలరాజధానులను జాతీయ రహదారులతో అనుసంధానం చేయడానికి కేంద్రం కృషి చేస్తున్నది. ఈ నిర్మాణం వెనుక ఉన్న ముఖ్యమైన అంశం తెలంగాణలో జాతీయ రహదారుల విస్తరణ. 2014 వరకు రాష్ట్రంలో 2,500 కిలోమీటర్ల జాతీయ రహదారులు ఉండగా, ప్రస్తుతం 5,200 కిలోమీటర్ల జాతీయ రహదారులు ఉన్నాయని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ విస్తరణ తెలంగాణలోని 32 జిల్లా కేంద్రాల గుండా జాతీయ రహదారుల అనుసంధానానికి తోడ్పడిందని అన్నారు. హైదరాబాద్-శ్రీశైలం రోడ్డు నిర్మాణం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం ద్వారా ప్రయాణానికి ..మిగతా 2లో



# స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి

### రూ.15 లక్షల నిధులతో అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

కూకట్‌పల్లి, మే3 (ప్రభాత ఉదయం) స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని శోభనా కాలనీలో ఉన్న అరబ్బా బాబా దర్గాలో ఉన్న స్మశాన వాటికకు రూ.15 లక్షల నిధులతో అభివృద్ధి పనులను దర్గా మత పెద్దలతో, దర్గా కమిటీ సభ్యులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ గత నెలలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్ని స్మశానవాటికలు పరిశీలించి నిధులు మంజూరు చేయించడం జరిగిందని, అందులో భాగంగా 15 లక్షల రూపాయల నిధులతో పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ యూసుఫ్, సల్లావుద్దీన్ ఎండీ వహీద్ షేక్, సమద్, మతిన్, సలీం, వజీద్, సయ్యద్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉన్నతమైన స్థానంలో ఉండి సమాజ సేవ చేయాలి: ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య

వరంగల్ మే 3, (ప్రభాత ఉదయం బ్యూరో): రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన శ్రమశక్తి అవార్డు వరంగల్ తూర్పు నియోజకవర్గం కిలా వరంగల్ ప్రాంతమునకు చెందిన బిల్లా శ్రీకాంత్ కు మేడే సందర్భంగా హైదరాబాద్ లో శ్రమశక్తి అవార్డు ఇచ్చారు. ఈసందర్భంగా మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు లు తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శాలువా బొకేతో ఘనంగా సన్మానించారు .అనంతరం ఆయన మాట్లాడుతూ మరెన్నో అవార్డులు అందుకోవాలని ఉన్నతమైన స్థానంలో ఉండి సమాజసేవ చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో బస్వరాజు శిరీష శ్రీమాన్ మాజీ కార్పొరేటర్ తత్తర లక్ష్మణ్, దామెర సర్వేశం,జన్ను రవి, సీనియర్ నాయకులు గోరంటల రాజు,కరాటే ప్రభాకర్,చాగంటి శ్రీనివాస్ ఐ ఎన్ టి యు సి చంద్రమౌళి, శ్రీధర్, ప్రభాకర్ కార్యకర్తలు పాల్గొన్నారు.




## వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

వరంగల్ మే 3 ,(ప్రభాత ఉదయం బ్యూరో): వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రు పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతియుత ర్యాలీలో వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య పాల్గొన్నారు. వరంగల్ నగరంలోని ఇస్లామియా కాలేజ్ (గ్రౌండ్స్ నుండి జక్రియా ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీలో పాల్గొని హిందూస్తాన్ జిందాబాద్ అంటూ నినదించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లింలపై కక్ష సాధింపు చర్యతో లౌకిక రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఇటువంటి మతోన్మాద చర్యలు చేపడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం మైనార్టీల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ వక్ఫ్ చట్టం సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నదని, దేశ లౌకిక స్వభావానికి సవాల్ విసిరే ఇలాంటి చట్టాలను ప్రజాస్వామిక వాదులు ఖండించాలని డాక్టర్ కావ్య పిలుపునిచ్చారు.



జిల్లా కలెక్టర్ సంతోష్ కు పూల మొక్కను అందజేస్తున్న లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ రావు

# జిల్లా కలెక్టర్ సంతోషం కలిసిన లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 3 (ప్రభాత ఉదయం) నూతన లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎల్.శ్రీనివాస రావు భాద్యతలు చేపట్టి జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ ను కలిసి పూల మొక్కను అందజేశారు. ఎల్.శ్రీనివాస రావు గతంలో నాగర్ కర్నూల్ పనిచేశారు. గద్వాల్ జిల్లాలో ఈ పదవిలో ఉన్న అయ్యప్ప రెడ్డి బదిలీ కావడంతో శ్రీనివాస రావు ఈ బాధ్యతలకు నియమించారు.

# కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మలు పార్టీ కార్యకర్తలు: ఎంపీ కడియం కావ్య

### ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగే వరకు అహర్నిశలు శ్రమిస్తానన్న ఎమ్మెల్యే నాగరాజు ప్రజలలో ఉంటూ పార్టీ కోసం పని చేసే వారికీ అవకాశాలు కల్పిస్తామన్న ఎమ్మెల్యే



వరంగల్ మే 3, (ప్రభాత ఉదయం బ్యూరో): కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం చేపట్టడం చాలా సంతోషకరమైన విషయమని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. హనుమకొండ హంటర్ రోడ్డు లోని సి ఎస్ ఆర్ గార్డెన్స్ నందు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశాన్నీ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ – వరద రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ ఎంపీ కడియం కావ్య పాల్గొనిమాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి బలమైన పునాది అని ,అలాగే పార్టీ బలంగా ఉంటేనే కార్యకర్తలు బలంగా ఉంటారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కార్యకర్తల కష్టంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని స్పష్టం చేశారు.నాయకులైనా,కార్యకర్తలైనా పార్టీని ఇబ్బంది పెట్టేవిధంగా వ్యవహరించకూదని సూచించారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో,కమిటీల ఏర్పాటులో పై స్థాయి నుండి కింది స్థాయికి రావడం సరైంది కాదని, గ్రామ స్థాయి నుండి పార్టీ సంస్థాగత నిర్మాణం చేపట్టాలని పేర్కొన్నారు. అప్పుడే సరైన నాయకత్వానికి అవకాశం లభిస్తుందని అన్నారు. సిఫార్సుల ద్వారా,నామినేటెడ్ గా పదవులు ఇవ్వకుండా క్షేత్రస్థాయిలో కార్యకర్తల సమక్షంలో సమావేశాలు నిర్వహించి అర్హతను బట్టి పదవులు కేటాయించాలని తెలిపారు. కమిటీల ఏర్పాటుకు ఒక నియమావళిని రూపొందించి దానికి అనుగుణంగా కమిటీల ఏర్పాటు ఉండాలని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలంటేరాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలంటే నాయకుల చుట్టూ తిరిగే వారికీ కాకుండా ప్రజలలో ఉంటూ పార్టీ కోసం పని చేసే వారికీ అవకాశాలు ఇవ్వాలని అన్నారు. పార్టీలోకి ముందు వచ్చామా, వెనక వచ్చామా అన్నది ముఖ్యం కాదని, పది మందిని కదిలించి పది ఓట్లు వేయించే వారే ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో అన్ని రకాలుగా ఉన్నప్పుడే ముందుకు వెళ్ళగలమని తెలిపారు. పార్టీకి నమ్మకంగా పని చేయడంతో పాటు ప్రజల కష్టసుఖలలో పాలు పంచుకోవాలి, పది రూపాయలు ఖర్చు పెట్టగలగాలి అప్పుడే రాజకీయాలలో ముందుకు వెళ్ళగలమని తెలిపారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి ప్రజా మద్దతు బలంగా ఉందని, ఆ మద్దతును కాపాడుకోవాలంటే ప్రజల్లో విశ్వసం కలిగించే వ్యక్తులకు అవకాశాలు ఇవ్వాలని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, చుట్టపు చూపులా వచ్చిపోతే ప్రజలు నమ్మరని అన్నారు. పిసిసి మార్గదర్శల మేరకు వర్ధన్నపేట నియోజకవర్గంలో 100శాతం నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకే అవకాశాలు దక్కుతాయాన్ని వెల్లడించారు. రాష్ట్రం ఇప్పుడు ఆర్థికపరమైన సవాళ్లను ఎదుర్కొంటుందని, ఇప్పటికే స్తామతకు మించి కేసీఆర్ అప్పులు చేశాడాని అన్నారు. అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆరఎస్, బీజేపీ పార్టీలు తీవ్రమైన దాడి చేస్తున్నాయని దాన్ని తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంతా ఒక్కటే అనే నినాదంతో ముందుకు వెళ్లాలని అప్పుడే ప్రత్యర్థిని దెబ్బకొట్టగలమని పేర్కొన్నారు. రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ రాహుల్ గాంధీ గారిని ప్రధానిని చేయడమే మన ప్రధాన లక్ష్యమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయన రాజేందర్ రెడ్డి, ట్రైస్కబ్ రవీందర్ రావు, వరంగల్ జిల్లా పిసిసి పరిశీలకులు ఎమ్మెల్సీ మహమ్మద్ అమీర్ అలీ ఖాన్, మేడి రవిచంద్ర ,ఆనమకొండ జిల్లా పరిశీలకులు కోటంరెడ్డి వినయ్ రెడ్డి ,హమ్మద్ ఎఐసిసి సభ్యులు పులి అనిల్ కుమార్, పీసీసీ సభ్యులు నమ్మిండ్ల శ్రీనివాస్, ఎఐసిసి యూత్ కాంగ్రెస్ నాయకురాలు తకెల్లపల్లి సాగరిక రావు, వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని రాష్ట్ర, జిల్లా మండల, డివిజన్, గ్రామ అధ్యక్షులు, సీనియర్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఇంటర్, పది తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటిన

# మూలమల్ల సహస్ర రెడ్డి, సుశాంత్ రెడ్డిలు





కొత్తకోట, మే3 ( ప్రభాత ఉదయం) కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు మూలమల్ల జగన్మోహన్ రెడ్డి మనవరాలు మూలమల్ల స్రవంతి ,రామ్ రెడ్డి దంపతుల కూతురు సహస్ర రెడ్డి ఇంటర్ ,సుశాంత్ రెడ్డి ఎస్ ఎస్ సి లో మంచి మార్కులు సాధించి ప్రతిభ చాటారు.ఇంటర్ %ఎ జూ ఎ%. మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం కలుపుకొని మార్కులు 991 సాధించిన సందర్భంగా కుమారుడు సుశాంత్ రెడ్డి ఎస్ ఎస్ సి ఫస్ట్ క్లాస్ 563 మార్కులు సాధించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మార్కెట్ చైర్మన్ మూలమల్ల రాజేశ్వరి భీమ్ రెడ్డి గారు సి డి సి మాజీ చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి గారు మాజీ మార్కెట్ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి ఎం సుందర్ రెడ్డి ఎం లోకా రెడ్డి ఎం సత్యనారాయణ రెడ్డి ఎం బాల్ రెడ్డి ఎం యుగంధర్ రెడ్డి ఎం చిన్నబాబు ఎం గోపాల్ రెడ్డి దాసరి వెంకట రంగారెడ్డి విజయ కుమార్ రెడ్డి రాజ వర్ధన్ రెడ్డి మహిపాల్ రెడ్డి ఎం చక్రగిరి వర్ధన్ రెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలియజేసినార

### వరంగల్ నగరం 14వ డివిజన్లో

# శ్రీ ఆంజనేయ స్వామి పూజా కార్యక్రమం

### పూజా కార్యక్రమంలో 400 మంది హనుమాన్ భక్తులు



వరంగల్ మే 3,( ప్రభాత ఉదయం బ్యూరో): వరంగల్ నగరంలో 14వ డివిజన్ ఏనుమాముల మార్కెట్ సుందరయ్య నగర్ లోమాడిశెట్టి సురేష్ శ్రీవాణి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ పూజా ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది . గణపతి పూజతో ప్రారంభించి ఆంజనేయస్వామి భక్తులతో భజనలతో పాటలతో సుందరయ్య నగర్ హనుమాన్ మాలదారులతో మారు మోగింది . పూజా ఆనంతరం మహా అన్న ప్రసాదవితరణకార్యక్రమం నిర్వహించడం జరిగింది . సుమారుగా 400 మంది హనుమాన్ భక్తులు పాల్గొన్నారు . పూజా కార్యక్రమం మైసమ్మ తల్లి ప్రధాన అర్చకుడు మోతుకూరి సారంగం శాస్త్రి, వేము నూరి రాజ్ కుమార్ చార్యులు, నరేష్ చర్యలు ,పల్నాటి బిక్షపతి శాస్త్రి పురోహితులు అత్యంత వైభవితంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్ష స్వాములు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీరామ నామ సంకీర్తనలతో సుందరయ్య అంతా మారుమోగిపోయింది.

### పార్టీ కోసం సుదీర్ఘ కాలం నుంచి

# పనిచేస్తున్న శ్రీధర్‌కు సన్మానం

బుద్వేల్, మే3(ప్రభాత ఉదయం) : మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారీ వాజ్ పేయి శత జయం తి సందర్భంగా శనివారం బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న రాజేంద్రనగర్ నివాసి వై శ్రీధర్ ను అటల్ బీహారీ వాజ్ పేయి మెమోంటో తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సంరచన కన్వీనర్ యెండల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. పార్టీ కోసం సుదీర్ఘ కాలం నుంచి పనిచేస్తున్న వారిని గుర్తించి అటల్ బీహారీ వాజ్ పేయి శత జయంతి సందర్భంగా సన్మానాలు చేస్తున్నట్లు తెలిపారు. వై.శ్రీధర్ 1986 నుంచి పార్టీ కోసం పనిచేస్తున్నారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు డాక్టర్ ప్రేంరాజ్, టి.ఆంజన్ కుమార్, రం గారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ లు ఉన్నారు.



బీజేపీ శ్రీధర్ కు సన్మానం



### తెలంగాణలో రహదారుల

# విస్తరణకు కృషి

మొదటి పేజీ తరువాయి...

సంబంధించిన దూరం తగ్గించబడుతుంది. దీనితో పాటు–, హైదరాబాద్–విజయవాడ మధ్య జాతీయ రహదారికి 6 లేన్‌ల నిర్మాణం కూడా జరుగుతుందని ఆయన చెప్పారు. జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతున్న ప్రాంతాల్లో కొన్ని చోట్ల భూ సేకరణ సమస్యలు తలెత్తుతున్నాయి. భూ సేకరణ ఆలస్యం అయితే, నిర్మాణం కూడా ఆలస్యం అవుతుందని కిషన్ రెడ్డి తెలిపారు. ఎంత త్వరగా భూమి సేకరించబడితే, అంత త్వరగా రహదారుల నిర్మాణం పూర్తి అవుతుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వేలాదిమంది కోట్లతో వందల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం జరుగుతుంది. తెలంగాణకు సంబంధించి 5 ప్రధాన కారిడార్ల నిర్మాణానికి లక్ష కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని కిషన్ రెడ్డి తెలిపారు.



# వరంగల్ కాశిబుగ్గలో కుక్కల పట్టివేత

### "ప్రభాత ఉదయం"దినపత్రిక కథనానికి స్పందన

వరంగల్ మే 3, (ప్రభాత ఉదయం బ్యూరో): వరంగల్ నగరంలో కాశిబుగ్గ ప్రాంతంలో 19 20 డివిజన్ల పరిధిలో కుక్కలు సైరవిహారం చేస్తున్నాయని ఈ నెల 1న ప్రభాత ఉదయం దినపత్రికలో కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి మునిసిపల్ సిబ్బంది అధికారులు స్పందించారు. శనివారం ఉదయం కుక్కలను పట్టుకొని ప్రత్యేక వాహనములో దూరప్రాంతాలకు తరలించారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి: కలెక్టర్

వరంగల్ మే 3, (ప్రభాత ఉదయం బ్యూరో): వరంగల్ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల ఏర్పాటు చేసిన రోడ్డు భద్రతా సమావేశంలో మాట్లాడారు .మానవ తప్పిదాల వల్ల అనేక ప్రమాదాలు సంభవిస్తాయని అన్నారు. నివారణకు తగిన సూచనలు ఏర్పాటు చేయాలన్నారు.

# సీనియర్, దళిత, పేద జర్నలిస్ట్ దర్శనాల ఇంద్రసేనకు అండగా నిలిచిన తోటి జర్నలిస్టులు

రాజేంద్రనగర్,మే03(ప్రభాత ఉదయం) సీనియర్, దళిత, పేద పాత్రికేయులు దర్శనాల ఇంద్రసేన కు తోటి జర్నలిస్టులు అండగా నిలిచారు. జర్నలిస్ట్ ఇంద్రసేన ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రమంలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటి నిర్మాణం మంజూరు చేసింది . అయితే ఇంటి పునాదుల వరకు లబ్ధిదారుడు నిర్మించుకోవాల్సి ఉండటంతో ఇంద్రసేన తోటి జర్నలిస్టుల దృష్టికి తీసుకొచ్చారు. దీంతో జర్నలిస్ట్ ఇంద్రసేన కు అండగా నిలిచేందుకు తోటి జర్నలిస్టులు ముందుకు వచ్చారు. రాజేంద్రనగర్ జర్నలిస్టు సంఘం అధ్యక్షులు మేకల దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.25 వేలు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో అందజేశారు.కేశంపేట్ మండలం పుట్టగొనిగూడలో ఇంద్రసేన కు మంజురైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం తన వంతు సహాయంగా తోడ్పాటున అందించారు. శనివారం .ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా ఇంటి పునాదుల కోసం మేకల దామోదర్ రెడ్డి కుమారుడు డాక్టర్ మేకల సాయిచరణ్ రెడ్డి (ఎండీ పల్మనరి మెడిసిన్) మొదటి జీతం రావడంతో అందులో నుంచి తనవంతుగా రూ.25 వేలు తన తండ్రి దామోదర్ రెడ్డి సూచన మేరకు ఆర్థిక సాయం చేయడానికి ముందుకు వచ్చారు.భవిష్యత్తులో ఇంద్రసేనకు ఆర్థికంగా అండగా ఉంటామని జర్నలిస్టు మిత్రులు ఇంద్రసేనకు హామీ ఇచ్చారు.ఇల్లు పూర్తిఅయ్యే వరకు అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.అవసరం అయితే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి త్వరగా ఇందిరమ్మ పథకం కింద ఇల్లు పూర్తి చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు అప్పారెడ్డిగూడెం భీమయ్య,మెక్కొండ ప్రేమ్ రాజ్,బుడిగెల బాబురావు,వర్కాల చందు,గద్దె యాదగిరి,కోరని మహేష్, ఇంద్రసేన కుటుంబ సభ్యులు రవి తదితరులు పాల్గొన్నారు



సీనియర్ జర్నలిస్ట్ ఇంద్రసేనకు ఇంటి నిర్మాణం కోసం నగదును అందజేస్తున్న తోటి జర్నలిస్టులు




విస్తరణ సదస్సు ముగింపు సమావేశం లో పాల్గొన్న డాక్టర్ షేక్ మీరా తదితరులు

# పరిశోధన ఫలితాలను రైతులుకు చేరవేయడానికి వ్యవసాయ విస్తరణ విభాగం కృషి చేయాలి

బుద్వేల్, మే3(ప్రభాత ఉదయం) : కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా రైతులకు వ్యవసాయ పరిశోధన ఫలాలను చేరవేయాలని, భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) అటారీ జోన్-10 డైరెక్టర్ డాక్టర్ షేక్ మీరా అన్నారు. రాజేంద్రనగర్ లో వ్యవసాయ అనుభంద విశ్వవిద్యాలయాలకు మూడు రోజుల పాటు జరిగిన విస్తరణ వార్షిక సదస్సు ముగింపు సం దర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ షేక్ మీరా మాట్లాడారు. వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన మార్పులు, నూతన వంగడాలు, మార్కెటింగ్ సౌకర్యాలు ఎప్పటికప్పుడు రైతులకు తెలిసేలా చూడాలన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, విస్తరణ సేవలను అందించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సం చాలకు డాక్టర్ ఎం. యాకాద్రి మాట్లాడుతూ, కృషి విజ్ఞాన కేంద్రాల అద్వర్యంలో మారుమూల పల్లెలలో నివసించే రైతులకు కూడా వ్యవసాయ సేవలు అందుతున్నాయన్నారు. దేశ వ్యాప్తంగా విస్తరణ కార్యక్రమాలు సమర్థంగా చేపడితేనే రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమ ంలో రాజేంద్రనగర్ లోని పీవీ నర్సింహ్మారావు పశు వైద్య విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులుడాక్టర్ ఎం.కిషన్ కుమార్, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాయలం విస్తరణ సం చాలకులు డాక్టర్ సురేశ్ రెడ్డి, పలువురు శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.





పార్కులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి

# పార్కులను ప్రజలకు ఉపయోగంగా నిర్మాణం చేయాలి: తోకల శ్రీనివాసరెడ్డి

బుద్వేల్, మే3 (ప్రభాత ఉదయం) : మైలార్దేవుపల్లి సారధి యూత్ క్లబ్ జీహెచ్ఎంసీ పార్కుతో పాటు టీ ఎన్ జీ వోస్ కాలనీ లో గల పార్కుల సుందరీకరణ పనులను అధికారులు ప్రజలకు అనుకూలంగా చేపట్టాలని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం గ్రేటర్ హార్టికల్చర్ విభాగం అధికారులతో కలసి ఆయన అభివృద్ధి చేయనున్న పార్కులను సందర్శించారు. పార్కులో రకరకాల పూలమొక్కలు, ఫుట్ పాత్ లు, చిన్నారులకు ఆడుకోవడానికి కావాల్సిన పరికరాలు ఏర్పాటు చేయాలన్నారు. పార్కుల నిర్వహణ కోసం కూడా సిబ్బందిని నియమించాలన్నారు. ప్రతి రోజు స్థానిక ప్రజలు ఉదయం, సాయంత్రం వేళలలో వాకింగ్ చేసుకోవడానికి పార్కులు అనుకూలంగా ఉండేటట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చరల్ ఆఫీసర్ అశోక్. స్థానిక నాయకులు, యువజన సంఘాల సభ్యులు బుచ్చిరెడ్డి, సం రెడ్డి శ్రీకాంత్ రెడ్డి. ఎల్వీ రెడ్డి, అనిల్ రెడ్డి, , పాండు యాదవ్. సుధాకర్, శశిధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి

## నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.....కలెక్టర్ బి.యం.సంతోష్ వెల్లడి.

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 3 (ప్రభాత ఉదయం) ఈ నెల 4వ తేదీన(ఆదివారం) జరగనున్న నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరగనున్న నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాలో 1029 మంది పరీక్షకు హాజరు కానున్నారని, ఈ మేరకు గద్వాల పట్టణంలోని మొత్తం 03 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర పాఠశాల, ప్రభుత్వ బాలికల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నీట్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక నోడల్ అధికారిని నియమించామని అన్నారు. కాగా, అభ్యర్థులు పరీక్ష ప్రారంభం అయ్యే సమయానికి కనీసం అరగంట ముందే లోనికి చేరుకోవాల్సి ఉన్నందున, నిర్ణీత సమయానికి ముందే కేంద్రాలకు చేరుకునేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. పరీక్ష కేంద్రంలోనికి అభ్యర్థులను ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారని అన్నారు. నిర్ణీత సమయం దాటిన తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. పరీక్ష హాల్ లోనికి వెళ్లే ముందు బయోమెట్రిక్ హాజరు, రిజిస్ట్రేషన్, తనిఖీ వంటి ప్రక్రియలు చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు ముందస్తుగానే చేరుకోవాలన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా అడ్మిట్ కార్డు పైన ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో, మరొక పోస్ట్ కార్డు సైజు ఫోటోను అతికించాలని అన్నారు. అదనంగా మరొక పాస్పోర్ట్ సైజ్ ఫోటోను, అప్డేటెడ్ ఆధార్ కార్డును, లేటెస్ట్ ఫోటోతో కూడిన ఐ.డి ప్రూఫ్ ను అభ్యర్థులు తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు. దివ్యాంగ అభ్యర్థులు వైకల్యాన్ని ధ్రువీకరించే సర్టిఫికెట్లను తీసుకురావాలన్నారు. పరీక్ష కేంద్రానికి ఎలక్ట్రానిక్ ఉపకారణాలైన మొబైల్ ఫోన్లు, డిజిటల్ చేతి గడియారాలు, బ్లూటూత్ లు ఆభరణాలు వంటివి అనుమతించబడవని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సీసీ కెమెరాలను అమర్చడం జరిగిందని, పకడ్బందీ నిఘా నడుమ సజావుగా పరీక్ష జరిగేలా చర్యలు తీసుకున్నామని, పోలీసు బందోబస్తు ఉంటుందని కలెక్టర్ తెలిపారు. నీట్ పరీక్షకు సంబంధించి అభ్యర్థుల సందేహాల నివృత్తి కోసం 9100901606 నెంబర్ కు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని సూచించారు.



10వ తరగతి టాపర్స్ ను సన్మానిస్తున్న పడమటి శ్రీధర్ రెడ్డి

# 10వ తరగతి టాపర్స్‌కు సన్మానం

బుద్వేల్, మే3(ప్రభాత ఉదయం): శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి టాపర్స్ గా నిలిచిన వారిని పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పడమటి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. అత్యధిక మార్కులు సాధించిన అదిత్య కుమార్ 535 మార్కులు, అర్చన 518 మార్కులు. వైష్ణవి 517 మార్కులు వచ్చాయి. వీరు ముగ్గురిని పాఠశాల అభివృద్ధి కమిటీ తరపున సన్మాణం చేశారు. ఈ సందర్భంగా పడమటి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, కష్టపడి ఇష్టం తో చదివితే ఉన్నత లక్ష్యం చేరుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సునిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్. ఉపాధ్యాయులు సుదాకర్, జనార్దన్ చారి, కరుణాకర్, సురేశ్. నర్సింహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.



వివరాలను వెల్లడిస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య, తదితరులు

# ఈ నెల 5వ తేదీ నుంచి రైతు ముంగిట్లో కి శాస్త్రవేత్తలు

బుద్వేల్, మే3(ప్రభాత ఉదయం) : ఈ నెల 5వ తేదీ నుంచి తెలంగాణ రాష్ట్రంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వివిధ శాఖలు, విభాగాల తో కలసి రైతు ముంగిట్లో కి శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు. శనివారం సైఫాబాద్ లోని కమ్యూనిటీ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ కార్యక్రమం గురించి వివరించారు. రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ఒక సామాజిక ఉద్యమం లా చేపట్టనున్నామన్నారు. రైతులు, రైతు కూలీలు, ఉపాధ్యాయులు, అభ్యుదయ రైతులు, విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే వ్యవసాయ విద్య ప్రవేశాలలో రైతు బిడ్డలకు 40శాతం ప్రత్యేక కోటా ఉందని, ఈ కోటాలో ఈ ఏడాది నుంచి రైతు కూలీల పిల్లలకు 15 శాతం కోటా సీట్లు ఇస్తామని ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య తెలిపారు. భవిష్యత్ తరాలకు ఉపయోగ పడే ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తమ ప్రాంతాలలో జరిగే కార్యక్రమాలలో పాల్గొనాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి కోరారు. వ్యవసాయ శాఖ ఈ కార్యక్రమంలో పూర్తి స్థాయిలో భాగస్వామ్యం అవుతుందని వ్యవసాయ శాఖ అడిషనల్ డైరెక్టర్ విజయ్ కుమార్ తెలిపారు. కార్యక్రమ వివరాలను వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ స్టూడెంట్స్ ఆఫైర్స్, కార్యక్రమ నోడల్ ఆఫీసర్ డాక్టర్ చల్లా వేణుగోపాల్ రెడ్డి వివరించారు. జూన్ 13వ తేదీ వరకు రాష్ట్రంలో 1200ల రెవెన్యూ గ్రామాలలో 200 శాస్త్రవేత్తల బృందాలు పర్యటించనున్నాయన్నారు. దక్షిణ వ్యవసాయ మండలంలో 100 మంది శాస్త్రవేత్తల బృందాలు, ఉత్తర, మధ్య తెలంగాణ మండలాలలో 50 చొప్పున శాస్త్రవేత్తల బృందాలు క్షేత్ర స్థాయి లో పర్యటించనున్నారు. పని దినాలలో ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ముందే ఎంపిక చేసుకున్న గ్రామాలలోని రైతు వేధిక లేదా ఇతర ప్రదేశంలో శాస్త్రవేత్తల బృందం రైతాంగం తో సమావేశమౌతుందన్నారు. ప్రతి బృందంలో ఇద్దరు శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విద్యార్థులు, ఇతర స్థానిక ప్రభుత్వ శాఖల సిబ్బం ది, అభ్యుదయ రైతులు ఉంటారన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.



ఉప్పర్ పల్లి లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్, నాయకులు విజయ్ పాల్ రెడ్డి

# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

బుద్వేల్, మే3(ప్రభాత ఉదయం) : ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయాలను కల్పించడమే తన ద్యేయం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని వివిధ బస్తీలలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శనివారం ఆయన శిలాఫలకాలను వేశారు. రాజేంద్రనగర్ డివిజన్ శివరాంపల్లి నుంచి సర్వారెడ్డి కాలనీ వరకు చేపట్టిన స్ట్రామ్ వాటర్ పైప్ లైన్ పనుల కోసం తవ్విన ప్రాంతంలో రూ.15.80లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు, ఉప్పర్ పల్లి లో రూ.10.50 లక్షలతో చేపడుతున్న అయ్యప్ప స్వామీ దేవాలయం కు అప్రోచ్ రోడ్డు పనులకు, మధ్యలో అగిపోయిన డ్రైనేజీ పనులను ప్రారంభించడానికి శిలాఫలకాలను వేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పి. అర్చన జయప్రకాశ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి శంకర్. నాయకులు పడమటి శ్రీధర్ రెడ్డి , ఎం. ప్రభాకర్ రెడ్డి, దాసరి రమేశ్. విజయ్ పాల్ రెడ్డి, అనుముల జాన్ పాల్, , క్రిష్ణాగౌడ్, బొక్క ప్రభాకర్ రెడ్డి , రగడం పల్లి శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# 10 తరగతిలో రంగారెడ్డి జిల్లా టాపర్‌కు సన్మాణం

బుద్వేల్, మే3 (ప్రభాత ఉదయం) : 10వ తరగతి పరీక్షా ఫలితాలలో రంగారెడ్డి జిల్లా లో టాపర్ గా నిలచిన పాపిశెట్టి కార్తీక్ ను మైలార్ దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. మైలార్దేవుపల్లి డివిజన్ గణేశ్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన పాపిశెట్టి కార్తీక్ 10వ తరగతి లో 584 మార్కులు సాధించి రంగారెడ్డి జిల్లాలోనే టాపర్ గా నిలవడం సంతోషకరమన్నారు. కార్తీక్ మైలార్ దేవుపల్లి డివిజన్ కు పేరు తీసుకువచ్చారన్నారు. కార్తీక్ కు విద్యాభోధన అందించిన ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను అభినందిస్తున్నానన్నారు. కార్యక్రమంలో గణేష్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులను అభినం దించారు.



పాపిశెట్టి కార్తీక్ ను అభినందిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

ప్రభాత ఉదయం



# 1098 చైల్డ్ హెల్ప్ లైన్ సేవలపై అవగాహన

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 3 (ప్రభాత ఉదయం)మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో 1098 చైల్డ్ హెల్ప్ లైన్ సేవలపై శనివారం బీచుపల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ... శివలీల జిల్లా బాలల పరిరక్షణ విభాగం పోనిక్ రవి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా తప్పిపోయిన పిల్లలను గుర్తించినట్టయితే 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు. భిక్షాటన చేస్తున్న పిల్లలు కనబడితే వారిని గుర్తించి 1098 నంబర్ కు సమాచారం అందిస్తే వారికి విద్యను అందించిన వారవుతారని పేర్కొన్నారు. బాలల సంరక్షణకు 24 గంటలు ఫోన్ నెంబర్ '1098' సేవలు అందు బాటులో ఉంటుందని అన్నారు. బాల కార్మిక వ్యవస్థ వల్ల పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని, పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపే విధంగా తల్లితండ్రులు శ్రద్ధ వహించాలన్నారు. బడి బయట పిల్లలను గుర్తించి పాఠశాలలో చేరిన పిల్లలను బడి మానేయకుండా చూసుకోవాలని కోరారు. బాల్య వివాహాలు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్స్ దస్తగిరి, నవీన్ కుమార్, ఆలయ చైర్మన్ ఏఓ మరియు ఆలయ పూజారులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షలు సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా,మే03(ప్రభాత ఉదయం) నీట్–2025 పరీక్షకు సంబంధించిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో శనివారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...మే 4న (ఆదివారం) నిర్వహించే నీట్ పరీక్షకు రంగారెడ్డి జిల్లాలో 19 కేంద్రాలను గుర్తించడం జరిగిందని,6 వేల 964 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు.నీట్ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తుతో పాటు 144 సెక్షన్ విధించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.పరీక్షా సమయంలో నిరంతర విద్యుత్తు ఉండేలా చూడాలని సూచించారు.పరీక్ష కేంద్రాల్లో సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రంలోకి అడ్మిట్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో తప్పిస్తే ఎలాంటి వస్తువులు కూడా తీసుకురాకూడదని కలెక్టర్ సూచించారు. వేసవి కాలం అయినందున పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు సౌకర్యాన్ని కల్పించాలని తెలిపారు.ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మెడికల్ సిబ్బందిని నియమించి అక్కడ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.నీట్ పరీక్షకు వచ్చే అభ్యర్థులకు సౌకర్యార్థంగా ఉండే విధంగా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు.

# చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్



కొత్తకోట , మే3 (ప్రభాత ఉదయం) దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జిఎంఆర్పుట్టినరోజు సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాపయ్య గారి కృష్ణారెడ్డి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కొత్తకోట చౌరస్తాలో 9:00 గంటలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభిస్తారు ,మార్కెట్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు, మండలం, టౌన్ ముఖ్య నాయకులు, మాజీ జడ్పీటీసీ, రైతు సమితి అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జిల్లా రైతు నాయకులు, మాజీ మార్కెట్ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, మాజీ కో ఆప్షన్ సభ్యులు,మున్సిపల్ , మండల, పట్టణ మహిళా నాయకులు, , మైనారిటీ, బిసి, ఎస్సీ, ఎస్టి, సెల్, ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు, మండలం, టౌన్, యుత్ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మార్కెట్ డైరెక్టర్లు, పిఎసిఎస్ డైరెక్టర్లు, (మాజీ సిడిసి, సింగిల్ విండో, మార్కెట్, చైర్మన్లు, వార్డ్ సభ్యులు, (గ్రామ పార్టీ అధ్యక్షులు) పార్టీ కార్యకర్తలు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుబీచుపల్లి యాదవ్, పి. అరుణ శ్రీనివాస్(మేస్త్రి శ్రీను) తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 3 (ప్రభాత ఉదయం)కేటిదొడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట స్థావరం పై పోలీసులు దాడులు నిర్వహించగా ఇద్దరిని అదుపు లోకి తీసుకుని వారి నుంచి రూ.5,600నగదు, సెల్ ఫోన్, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. కేటిదొడ్డి ఎస్ఐ బి.శ్రీనివాసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కేటిదొడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈర్లబండ గ్రామ శివారులో గుట్టుచప్పుడు కాకుండా పేకాటడుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు పేకాటస్థావరంపై దాడులు నిర్వహించారు. పేకాటడుతున్న ఇద్దరిని అరెస్టు చేశారు. మరో నలుగురు పేకాట రాయుళ్లు పరారయ్యారు. నిందితుల నుంచి రూ.5,600 నగదు, 1 వాహనం, 1 సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెల్లడించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# గత ప్రభుత్వం రైతుబంధు నెపంతో రైతులకు అన్ని రకాల సబ్సిడీలు ఎత్తివేసింది: ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట, మే3(ప్రభాత ఉదయం)గత ప్రభుత్వం రైతుబంధు నెపంతో రైతులకు అన్ని రకాల (విత్తనాలపై, ఎరువులపై, అగ్రికల్చర్ పనిముట్లపై) సబ్సిడీలు పూర్తిగా ఎత్తివేసిందని దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు గవినోళ్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం కొత్తకోట మండలం ఆమడబాకుల గ్రామంలోని రైతు వేదిక వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొని రైతులకు ట్రాన్స్ఫార్మర్స్ , స్ప్రింక్లర్ల లు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... గత ప్రభుత్వం రైతుబంధు నెపంతో రైతులకు అన్ని రకాల (విత్తనాలపై, ఎరువులపై, అగ్రికల్చర్ పనిముట్లపై) సబ్సిడీలు పూర్తిగా ఎత్తివేశారని అన్నారు, గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిన, రాష్ట్రాన్ని ఆర్థికంగా చక్క దిద్దుకుంటూ ఇచ్చిన హామీలు నెరవేర్చుకుంటూ... రైతుల కోసం గతంలో తీసుకువచ్చిన పథకాలను పునరుద్ధరించి.. రైతులకు స్పింక్లర్స్ ను పంపిణీ చేస్తున్నామని తెలిపారు అదేవిధంగా మరోసారి నియోజకవర్గంలో బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఉంటే అమడబాకుల గ్రామంలోని పులిగుట్ట పలుగురాళ్ల గుట్టగా మారేదని తెలిపారు, తాను గత ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన విధంగా పులి గుట్టను కాపాడుతానని చెప్పిన విధంగా పులిగుట్టను రక్షించామని తెలిపారు.తదనంతరం గ్రామంలో సాయి శంకర్, విజయ్ కుమార్ ల ఇవి కో వాటర్ బాటల్స్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించి ఎమ్మెల్యే జియంఆర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, మాజీ సి డి సి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్లాంట్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే జిఎంఆర్



# ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రవేశపెట్టిన పేద, మధ్యతరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకొని అమలు చేస్తుంది

### కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

కూకట్పల్లి, మే3 (ప్రభాత ఉదయం) తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ పథకమైనా పేద మధ్యతరగతి ప్రజలను లక్ష్యంగా చేసుకొని అమలు చేస్తున్నదేనని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో మన కాంగ్రెస్ ప్రభుత్వం మూడు కోట్ల మందికి సన్న బియ్యం అందించడం గొప్ప సాహసోపేత నిర్ణయం అని కొనియాడారు. నియోజకవర్గ పరిధిలోని బేగంపేట ప్రకాష్ నగర్ లో శనివారం విశాల్ సుదం కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో రమేష్ సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారులకు స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమాన్ని జోడు గుర్రాల్లా భావిస్తూ ప్రభుత్వ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు దగ్గర్నుంచి కులగణన చేపట్టడం వరకు రేవంత్ రెడ్డి దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, టోచర్, నర్సింగ్ రావు, అరుణ్, పర్వేజ్, మోయిజ్, కరుణాకర్, బాల తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు వస్తుంది

### అధికంగా ఉన్న బీసీలకు పూర్తి న్యాయం చేకూరే అవకాశం ఉంది

### జనసేన నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

కూకట్పల్లి, మే3 (ప్రభాత ఉదయం) కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం లేదంటే కులగణన పై తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక ఘట్టం అని కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. మోదీ ప్రభుత్వ చారిత్రాత్మక కుల గణన నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జనగణలో భాగంగా కుల గణన నిర్ణయం సమాజంలో అత్యధిక శాతం జనాభా ఉన్న ప్రత్యేకించి బీసీలకు సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి, దేశ సామాజిక బలాన్ని బలోపేతం చేసే దిశగా గొప్ప ముందడుగు అని అన్నారు.. చరిత్రలో చివరిసారిగా కుల గణన 1931లో బ్రిటిష్ ప్రభుత్వం నిర్వహించింది. అప్పటి నుండి, షెడ్యూల్డ్ కులాలు, గిరిజనాల గణన తప్ప, ఇతర కులాలపై అధికారిక గణన జరగలేదు. వాస్తవిక డేటా లేకపోవడం వల్ల అనేక దశాబ్దాలుగా ఓ బి సి లు సహా అనేక వర్గాలకు సరైన విధానాలు రూపొందించడంలో అంతరాయం ఏర్పడింది. 94 ఏళ్ల తర్వాత మోదీ ప్రభుత్వం ఈ ప్రక్రియను తిరిగి ప్రారంభించడం పారదర్శక పాలనకు, నిదర్శనం. కుల గణనపై కాంగ్రెస్ పార్టీ, దాని మిత్రపక్షాల ద్వంద్వ వైఖరిని ప్రజలకు తెలియజేయడం అవసరం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ తరచుగా కుల గణనను రాజకీయ నినాదంగా వాడింది. అధికారంలో ఉన్నప్పుడు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయి కుల గణన చేపట్టడంలో విఫలమైంది. 2010లో యూపీఏ హయాంలో కేవలం సర్వే మాత్రమే నిర్వహించి, సేకరించిన డేటాను పూర్తిగా విడుదల చేయలేదు. పారదర్శకత లేకుండా వ్యవహరించారు. ఎన్డీఏ ప్రభుత్వ దృష్టికోణం స్పష్టంగా ఉందని వాస్తవిక డేటా ఆధారంగా సంక్షేమ పథకాలు రూపొందించాలి, సామాజిక న్యాయం కల్పించాలి. కుల గణన ద్వారా వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా విధానాలు రూపొందించేందుకు అవకాశం ఉంటుంది. అవసరమైన వర్గాలకు న్యాయమైన ప్రాతినిధ్యం, వనరుల పంపిణీ జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ చేసినట్టు అయోమయం, విభజన కలిగించే ప్రయత్నాలు బీజేపీ చేయదు. ఐక్యత, పారదర్శకత, అందరికీ అభివృద్ధే మా లక్ష్యం. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు 10% రిజర్వేషన్ అమలు చేసి, సామాజిక సమరసతను కాపాడిన ఘనత మోదీ ప్రభుత్వదే అని అన్నారు. మోదీ ప్రభుత్వం తీసుకున్న కుల గణన నిర్ణయం చారిత్రాత్మకమైనది, ధైర్యమైనది. ఇది వెనుకబడిన వర్గాలను శక్తివంతం చేస్తుంది, దేశ సామాజిక, ఆర్థిక పునాదులను బలోపేతం చేస్తుంది. కాంగ్రెస్ పార్టీ రాజకీయ స్వార్థం, నిర్లక్ష్యాన్ని ప్రజలకు బహిర్గతం చేస్తుంది. అన్ని రాజకీయ పార్టీలూ దేశ నిర్మాణ దృక్పథంతో ఈ నిర్ణయానికి మద్దతివ్వాలని కోరారు.





# జిల్లా , సెషన్స్ న్యాయమూర్తిగా భాద్యతలు చేపట్టిన ఎన్.ప్రేమలతని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 3 (ప్రభాత ఉదయం)జిల్లా , సెషన్స్ న్యాయమూర్తిగా భాద్యతలు చేపట్టిన ఎన్.ప్రేమలత ని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం గద్వాల్ కోర్ట్ లో ప్రధాన జిల్లా , సెషన్స్ న్యాయమూర్తిగా భాద్యతలు చేపట్టిన ఎన్.ప్రేమలత ని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మర్యాదపూర్వకంగా పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆమెకు పూల మొక్కను అందజేసి అభినందనలు తెలిపారు. ప్రేమలత గతంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రధాన జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తిగా పనిచేశారు.గద్వాల్ జిల్లాలో ఈ పదవిలో ఉన్న కె. కుషా బదిలీ కావడంతో ఆమెను ఈ స్థానానికి నియమించారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయవాదులు,అధికారులు హాజరయ్యారు.

# శంషాబాద్ గ్యాస్ సిలిండర్ వినియోగదారులకు సూచన

### ప్రియాంక గ్యాస్ సర్వీస్

శంషాబాద్, మే 3( ప్రభాత ఉదయం ) శంషాబాద్ లోని వంట గ్యాస్ వినియోగదారులు కొందరు మా సంస్థ మాజీ ఉద్యోగులతో జాగ్రత్తగా ఉండాలని శంషాబాద్ లోని ప్రియాంక గ్యాస్ సర్వీసెస్ ఓ ప్రకటనలో కోరింది. ఆన్ లైన్ లో గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకున్న వినియోగదారులు సిలిండర్ డెలివరీ టైమ్ లో మాత్రమే ఓటీపీ చెప్పాలని సిలిండర్ డెలివరీ చేయకుండా మొబైల్ ఫోన్లో ఓటీపీ నెంబర్ చెప్పమని అడిగితే అందుకు నిరాకరించాలని తెలిపారు. మా సంస్థలో సర్వీస్ బాయ్స్ గా పని చేసిన ముగ్గురు వ్యక్తులు ప్రస్తుతం పని చేయడం లేదని తెలిపారు. ఆర్ వినోద్ కుమార్ ( ఊట్ పల్లి. తుండుపల్లి .) ఫోన్ నెంబర్ 90146 46 542.. ఎం రాజు ( శాతం రాయి. గగన్ పహాడ్ ) ఫోన్ నెంబర్ 93908 00879. వెంకటేష్ ( ఆర్.బి నగర్ .) ఫోన్ నెంబర్. 97002 54566. ఈ నంబర్ల నుండి వినియోగదారులకు కాల్స్ వస్తే స్పందించరాదని తెలిపారు. వీరితో గ్యాస్ సిలిండర్లకు సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరిపోవద్దని సూచించారు. వీరికి డబ్బులు ఇవ్వడం కానీ. ఓటీపీలు చెప్పడం కానీ. ఖాళీ సిలిండర్లు ఇవ్వడం కానీ చేయరాదని విజ్ఞప్తి చేశారు. వీరు ముగ్గురు ప్రస్తుతం తమ సంస్థలో ఉద్యోగాలు చేయడం లేదని వీధితో జరిపే లావాదేవీలకు తమ సంస్థకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. వినియోగదారులకు ఏదైనా అవసరం ఉంటే ప్రియాంక గ్యాస్ సర్వీసెస్ ఫోన్ నెంబర్ 90002 22598 నంబర్కు ఫోన్ చేసి సంప్రదించాలని సూచించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608